# వయోవృద్ధుల, వికలాంగుల గ్రీవెన్స్ డే ఉదయం నిర్వహించాలని పలువురి డిమాండ్

నల్గొండ జిల్లా బ్యూరో

నల్గొండ జిల్లాలో నిర్వహించే వయోవృద్ధుల, వికలాంగుల సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి శనివారం నిర్వహించే గ్రీవెన్స్ డే ను ఉదయం 9 గంటల నుంచి ఒంటిగంట వరకు నిర్వహించాలని పలువురు వికలాంగులు, పోయేవృద్ధులు విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రీవెన్స్ డేను మధ్యాహ్నం 3 గంటల నుంచి 4 గంటల వరకు నిర్వహించడంతో పలువురు వయోవృద్ధులు, వికలాంగులు ప్రజావాణి కార్యక్రమానికి రాలేకపోతున్నారు. ఎండలు విపరీతంగా ఉండడంతో ఉదయం పూట నిర్వహిస్తే వృద్ధులు వికలాంగులు రావడానికి వీలు ఉంటుందని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. జిల్లాకు చెందిన వివిధ ప్రాంతాల నుండి వచ్చే వికలాంగులు వయోవృద్ధులకు మధ్యాహ్నం సమయంలో గ్రీవెన్స్ డే నిర్వహించడం వలన విపరీతంగా ఎండలు ఉండటం వల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అందుకు జిల్లా కలెక్టర్ మానవతా దృక్పథంతో గ్రీవెన్స్ డేను ప్రతి శనివారం ఉదయం పూట నిర్వహించాలని వయోవృద్ధులు, వికలాంగులు విజ్ఞప్తి చేస్తున్నారు.


సూర్య 18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 26, మార్చి 2025 పేజీలు - 8


# సిఎం రేవంత్‌రెడ్డి సభకు ముమ్మర ఏర్పాట్లు


## – సభాస్థలిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : పట్టణంలో ఈ నెల 30వ తేదీన ఉగాది పర్వదినం రోజున సిఎం ఎనుముల రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ తెలిపారు. మంగళవారం పట్టణంలో సిఎం సభా ఏర్పాట్లను జిల్లా ఎస్‌పి నరసింహాతో కలసి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సభ జరిగే ప్రాంగణం పరిశీలించి హెలిప్యాడ్ దిగే వద్ద విద్యుత్ స్తంభాలు తొలగించి ఆ లైన్‌లో ఉన్న విద్యుత్ సరఫరాను వేరే రూట్‌లో సరఫరా చేయాలని, హెలిప్యాడ్ నుండి సభా వేదిక వరకు అప్రోచ్‌రోడ్డును వేయాలని, బారికేడ్లు నిర్మించాలని అధికారులకు సూచించారు.విఐపి, అధికారుల పార్కింగ్‌లను పరిశీలించారు.హెలిప్యాడ్‌ను, అప్రోచ్ రోడ్లు ఈ నెల 27వ తేదీ సాయంత్రంలోపు పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలు ఎక్కువ మంది రానున్న నేపథ్యంలో ట్రాఫిక్ సమస్య లేకుండా పలుచోట్ల పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. పార్కింగ్ స్థలాలకు వెళ్లే రోడ్డులో గుంటలు పూడ్చి, రోలింగ్ ద్వారా చదును చేయాలని, దారి పొడవునా ఏమైనా కంపచెట్లు అడ్డు వస్తే తొలగించాలని, పార్కింగ్‌లో ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి పార్కింగ్‌లో రెండు దారులు తయారు చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో సిఎం రేవంత్‌రెడ్డి పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ హెలిప్యాడ్, పార్కింగ్, విఐపిలకు ప్రోటోకాల్, సభా వేదిక తహసీల్దార్‌లకు ఇంచార్జి విధులు కేటాయించామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎండాకాలం కాబట్టి ప్రజల కోసం చల్లని త్రాగునీరు, మజ్జిగ ఏర్పాట్లు చేయాలని, ప్రతి సెక్టార్‌కు ఎంపిడివో, ఎంపివో ఇంచార్జిగా ఉంటూ పంచాయతీ కార్యదర్శులను సపోర్టుగా ఉంచుకుంటూ గ్రామపంచాయతీ సిబ్బంది సహాయంతో ప్రజలకు వచ్చిన త్రాగునీరు, మజ్జిగ అందచేయాలని తెలిపారు. అధికారులు ఐడీ అధికారులు ధరించాలన్నారు. సమాచారశాఖ ద్వారా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, సూర్య నారాయణ, తహసీల్దార్‌లు నాగార్జునరెడ్డి, కమలాకర్, మంగా, కవిత, సైదులు, సురేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలయంలో ఏకాదశి లక్ష పుష్పార్చన పూజలు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ఏకాదశి పర్వదినాన్నిపురస్కరించుకుని మంగళవారం యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ ఆలయంలో స్వామి అమ్మవారులకు ఘనంగా లక్ష పుష్పార్చన పూజలు ఆలయ అర్చకులు నిర్వహించారు. సుమారు గంట పాటు, ఆలయ అర్చకులు ప్రధాన ఆలయంలోని ముఖమండపంలో లక్ష పుష్పార్చన పూజలు, పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం చేపట్టారు. వేదపండితుల, వేద మంత్రోచ్ఛారణ చేత, సన్నాయి మేళం నడుమ ఆలయ సంప్రదాయం ప్రకారం ఈ ఉత్సవం శాస్త్రోక్తంగా జరిగింది.లక్ష పుష్పార్చన పూజల్లో పాల్గొన్న భక్తులకు, విశిష్టతను ఆలయ ప్రధాన అర్చకులుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎ.భాస్కరరావు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో కుటుంబ సభ్యులతో కలసి మొక్కులు చెల్లించుకున్నారు. మంగళవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం. 22,79,976.





# పోలీస్ శాఖ అధ్వర్యంలో పోలీస్ ముస్లిం సిబ్బందికి ఇఫ్తార్ విందు

నల్గొండ జిల్లా బ్యూరో

రంజాన్ మాసం పురస్కరించుకొని జిల్లా యస్.పి ఆద్వర్యంలో పోలీస్ శాఖలో పని చేస్తున్న ముస్లిం సిబ్బందికి పోలీస్ ఆడిటోరియం నందు ఇఫ్తార్ విందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్ జిల్లా యస్.పి శరత్ చంద్రపవార్ పాల్గొనీ మాట్లాడుతూ పోలీస్ శాఖ తరుపున ముస్లిం సోదరీ, సోదరులకి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ముస్లిం పోలీస్ సిబ్బంది విధులు నిర్వహిస్తూ ఎంతో భక్తశ్రద్ధలతో నెల రోజుల పాటు ఉపవాసాలు చేస్తూన్నారని, రంజాన్ పండుగ సందర్భంగా ఈ సంవ్సరమంతా వారి వారి కుటుంబ సభ్యులతో సుఖ సంతోషములతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరడం జరిగింది. మిగతా 2లో

## రబీ ధాన్యం కొనుగోలుకు...

# రైస్ మిల్లర్లు సంపూర్ణ సహకారం అందించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ జిల్లా బ్యూరో

రబీ ధాన్యం కొనుగోలు పై రైస్ మిల్లర్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. రైస్ మిల్లర్ల సమస్యను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు సానుకూలతతో ఉంటుందని, ముఖ్యంగా పెండింగ్ ట్రాన్స్ పోర్ట్ బిల్లుల చెల్లింపు, పాత గన్ని బ్యాగుల సమస్య, ఎఫ్‌సిఐ, 67% ఈల్డింగ్ వంటి సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఇందులో భాగంగా గడిచిన అక్టోబర్ నుండి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ ట్రాన్స్ పోర్ట్ బిల్లుల చెల్లింపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 1400 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. తక్కిన బిల్లులను ప్రభుత్వం దశలవారీగా చెల్లిస్తోందని అప్పటివరకు వేచి ఉండాలని కోరారు. పాత గన్ని బ్యాగులకు సంబంధించిన సమస్యను పరిష్కరిస్తామని, ఇందుకుగాను రైస్ మిల్లుల వారిగా పాతగన్నీ బ్యాగుల సమాచారాన్ని సేకరించాలని ఇన్చార్జి జిల్లా పౌర సరఫరాల అధికారిని ఆదేశించారు. రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజిస్టర్‌లను సరిగా నిర్వహించాలని, మిర్యాలగూడ ప్రాంతంలో వెంటనే కొనుగోళ్లు, ఆన్‌లోడ్ ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం వచ్చినప్పుడు టెక్నికల్ పర్సన్‌తో పాటు, హమాలీలను సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. జిల్లా యంత్రాంగం తరఫున రైస్ మిల్లర్లకు పూర్తి సహకారం అందిస్తామని, అదేవిధంగా మిల్లర్లు సైతం వ్యవహరించాలని, ఎఫ్ సి ఐ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే ఎవరిని ఉపేక్షించమని చెప్పారు. ధాన్యం కొనుగోలులో గత ఖరీఫ్ సీజన్లో జరిగిన చిన్న చిన్న లోపాలన్నింటిని అధిగమించడం జరుగుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో మిల్లర్లు మిగతా 2లో

# ఆకాంక్ష విద్యార్థి జాతీయ కబడ్డీ పోటీలకు ఎంపిక



హాలియా, మేజర్‌న్యూస్ : జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు హాలియా మున్సిపాలిటీలోని ఆకాంక్ష ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి యం.పవన్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొదాల రవీందర్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి నెలలో వికారాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు నల్లగొండ జిల్లా జట్టుకు ఎంపికై ప్రతిభ కనబరిచి ఈనెల 27 నుంచి 31 వరకు బీహార్ రాష్ట్రంలోని గయలో జరగబోయే 34వ సబ్ జూనియర్ కబడ్డీ ఛాంపియన్ షిప్ కు తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థిని కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు, డైరెక్టర్ ఉన్నం శ్రీను బాబు, వైస్ ప్రిన్సిపాల్ మహమ్మద్ కరీం, పిఈటి ఆవుల చంద్రశేఖర్, ఉపాధ్యాయులు అభినందించారు. జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో చక్కని ప్రతిభ కనబరిచి ఆటలో రాణించి పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆశాభావం వ్యక్తపరిచారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ సైబర్ క్రైమ్ అవేర్నెస్

## హార్ట్ స్ట్రోక్ గురించి అవగాహన సదస్సు



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియాలో లక్ష్మి నరసింహ గార్డెన్‌లో రోడ్డు ప్రమాదాల నివారణ గురించి, సైబర్ క్రైమ్ అవేర్నెస్, అకస్మాత్తుగా వచ్చేటటువంటి హార్ట్ స్ట్రోక్ గురించి వేసవికాలం సంభవించినందువలన వడదెబ్బ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో హాలియా సీఐ హాలియా ఎస్ఐ మరియు హాలియా ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ రామకృష్ణ మరియు నల్గొండ జిల్లా పోలీస్ కళాబృందం తదితరులు పాల్గొనడం జరిగింది.

# రైస్ మిల్లర్లు సంపూర్ణ సహకారం అందించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఖరీఫ్‌లో లాగే రబీలో సైతం సహకారం అందించాలని, ఏలాంటి ఇబ్బందులకు ఆస్కారం లేకుండా ధాన్యాన్ని దించుకోవాలని, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, 2022- 23 ఆక్షన్ ధాన్యం, ఫిలిప్పీన్స్ కు చెల్లించాల్సిన ధాన్యం డెలివరీ కచ్చితంగా ఇవ్వడం, ధాన్యం వాహనాలను తక్షణమే ఆన్ లోడ్ చేసుకుని వెంటనే పంపడం వంటివి చెయ్యాలని అన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ గత సీజన్లో ధాన్యం కొనుగోలు జిల్లాలో బాగా జరిగాయని, ఈసారి అదేవిధంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, మిల్లర్లు అన్ని రకాల ధాన్యాన్ని దించుకోవాలని కోరారు. పౌరసరఫరాల జిల్లా మేనేజర్,ఇన్చార్జి డిఎస్ఓ హరీష్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి మాట్లాడారు. అంతకు ముందు జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నారాయణ, భద్రాద్రి, మిర్యాలగూడ, చిట్యాల, హాలియా, నల్గొండ, దేవరకొండ, తదితర ప్రాంతాల రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం కోరినట్లుగా అన్ని రైస్ మిల్లులు బ్యాంకు గ్యారంటీని దాదాపు ఇచ్చాయని, గన్ని బ్యాగుల సమస్యను తీర్చాలని, పెండింగ్ ట్రాన్స్‌పోర్ట్ చార్జీలు చెల్లించాలని, టెండర్ ధాన్యం, తదితర విషయాలలో సహకరించాలని కోరారు.

# ప్రధానోపాధ్యాయని పై సస్పెన్షన్ ఎత్తివేయాలి

## సముద్రాల నగేష్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : నెల్వలపల్లి ప్రధానోపాధ్యాయుడు, తపస్ మండల అధ్య క్షుడు సోనగంటి వేణుగోపాల్ పై సస్పెన్షన్ ఎత్తివేయాలి బీజేపీ మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మండలంలో అక్రమ డిప్యూటేషన్లపై, ప్రశ్నిస్తే సస్పెండ్‌లు చేయడం సిగ్గుచేటన్నారు. ఒక ఉపాధ్యాయ సంఘానికి మద్దతుగా మండల, జిల్లా విద్యాధికారులు కలిసి తాము చెప్పినట్టు నడుచుకోకపోతే సస్పెండ్ లు చేస్తామని బెదిరించడం చేసిన తప్పులు కప్పిపుచ్చుకోవడానికి హెడ్‌మాస్టర్‌ను సస్పెండ్ చేయడం తగదన్నారు, నెల్వలపల్లి స్కూలులో ఇద్దరు మహిళా టీచర్‌ల మధ్యన జరిగిన చిన్న గొడవకు హెడ్మాస్టర్‌ను బాధ్యుడిని చేయటం అధికారుల దివాలా కోరుతనంకు నిదర్శనం అన్నారు. చాకలి శేరిపల్లి పాఠశాలలో ఒక మహిళా టీచర్ పైన పాఠశాల సమయంలో చౌల్లతండలో పనిచేసే ఇద్దరు మహిళా టీచర్లు గత డిసెంబర్‌లో దౌర్జన్యం చేస్తే తూ తూ మంత్రంగా విచారణ జరిపిన అధికారులు నెల్వలపల్లి స్కూలు హెడ్మాస్టర్ విషయంలో కుట్ర పూరితంగా సస్పెండ్ చేయటం దారుణం అన్నారు. లోకాయుక్తలో డీఈఓ పై నెల్వలపల్లి గ్రామస్తులు అక్రమ డిప్యూటేషన్‌ల పై పలు ఫిర్యాదులు చేయడంతో పై అధికారులు వేసే మొట్టి కాయలకు తట్టుకోలేక ఫిర్యాదులను వెనక్కు తీసుకోండని ప్రధానోపాధ్యాయుని బెదిరించటం ఏంటనిఅన్నారు. గ్రామస్థులు చేసిన పిర్యాదుకు ఒక హెడ్మాస్టర్‌కు సంబంధం ఏంటని ప్రశ్నించారు, వారికి అనుకూలమైన ఎంఈఓలను ఎంక్వయిరీలకు పంపించి ప్రశ్నించే గొంతుకలను గొంతు నులిమే ప్రయత్నాలు చేసిన డిఈవో పై జిల్లా కలెక్టర్ స్పందించి అవినీతి అధికారుల పై వేటు వేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే రోజుల్లో బిజెపి, ఏబీవీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎంఈఓ, డిఈఓ ఆఫీస్‌లను ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

# ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన తండావాసులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలో రోటిగడ్డ తండ గ్రామం ఎమ్మెల్యే బాలునాయక్ నిధుల నుండి మాజీ సర్పంచ్ ఇస్లావత్ పద్మపూల్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో 25 కెవి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్‌కు తండా ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ వార్డ్ నెంబర్ నేనావత్ కైలాస్, నేనావత్ రవీందర్, ఇస్లావత్ తావూరియా, ఇస్లావత్ రమేష్, నేనావత్ రాంచంద్, సింగిల్ విండో డైరెక్టర్ పెద్దమ్మ, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఫుల్‌సింగ్ నాయక్ మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం వలన తండాలో కరెంటు నిరంతరంగా మంచి వోల్టేజ్‌తో సప్లై అవుతుందని వారు అన్నారు.

## పోలీస్ శాఖ అధ్వర్యంలో

# పోలీస్ ముస్లిం సిబ్బందికి ఇఫ్తార్ విందు

(మొదటిపేజీ తరువాయి)

ఈ కార్యక్రమంలో ఆడిషనల్ ఎస్పీ రమేష్, డియస్పిలు శివరాం రెడ్డి, రాజశేఖర్ రాజు, లక్ష్మి నారాయణ శ్రీనివాసులు, సిఐలు, ఆర్.ఐలు, యస్.ఐలు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, ముస్లిం, హిందూ మత పెద్దలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు

# పల్లె రవి కుమార్‌ను పరామర్శించిన నాయకులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం మాజీ అధ్యక్షుడు పల్లె రవి కుమార్ ఇటీవల కాలు ఫ్రాక్చర్ కావడంతో హైదరాబాద్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. మంగళవారం మునుగోడు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అద్యక్షుడు సురిగి నర్సింహ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెరుకుపల్లి వెంకన్న, అనగంటి కృష్ణలు ఉన్నారు.

## చీకటిని పారద్రోలి వెలుగునిచ్చిన

# ఎమ్మెల్యే రాజన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : గ్రామాలలో అలముకున్న చీకట్లను పారద్రోలి విధి లైట్లతో వెలుగునిచ్చిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని మండలంలోని జమస్థాన్‌పల్లి గ్రామానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. మంగళవారం జమస్తాన్‌పల్లి గ్రామానికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పంపించిన 28 వీధి లైట్లను ప్రారంభించి పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏనాడు గ్రామాలలో వీధి లేట్లను ఏర్పాటు చేయలేదని, అందుకు నిదులు కేటాయించకపోవడంతో గ్రామాలన్ని అందకారంలో మునిగాయన్నారు. రాత్రి సమయంలో ప్రజలు బయటకు వెళ్లాలంటే ఇబ్బందులకు గురైయ్యే వారన్నారు. ప్రతి గ్రామానికి ఎమ్మెల్యే వీధి లైట్లు అమర్చడంతో రాత్రి కూడా పట్టపగలాగే ఉందన్నారు. మా గ్రామానికి వీధిలైట్లు ఇచ్చిన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి గ్రామస్తులు కృతజతలు తెలిపుతున్నమన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు సీనియర్ జర్నలిస్టు జాజుల స్వామి గౌడ్, మాజీ సర్పంచ్ ముంత యాదగిరి, నాయకులు జాజుల శంకర్, అందుగుల భాస్కర్, అందుగుల మారయ్య, తుపాకి పార్వతమ్మ, ముంత గణేష్, పంతంగి వెంకటయ్య, మంగదుడ్ల నర్సింహ్మా, జాజుల రవి, పగిళ్ల లింగస్వామి, శేఖర్, ముంత లక్ష్మయ్య, జాజుల మారయ్య, ముంత లింగస్వామి, పంతంగి యల్లయ్య, ముంత మారేష్, తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు అదృశ్యం

రాజపేట, మేజర్‌న్యూస్ : తండ్రి మందలించాడని ఇంట్లో ఎవరికి చెప్పకుండా యువకుడు అదృశ్యమైన సంఘటన మండలంలోని మల్లెగూడెంలో మంగళవారం జరిగింది. గ్రామానికి చెందిన యువకుడు రెడ్డబోయిన హరిబాబు అలియాస్ అభినీ తండ్రి మందలించాడని ఈనెల 21న ఇంట్లో చెప్పకుండా వెళ్ళిపోయాడు. గత మూడు రోజుల నుంచి యువకుడి ఆచూకీ కోసం బంధువుల ఇళ్లలో, ఇతర చోట్ల వెతకగా ఆచూకీ తెలియలేదు. దాంతో తండ్రి మల్లయ్య స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ అనిల్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని గోలిగూడెం గ్రామానికి చెందిన పిన్నింటి మల్లారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు కుటుంబానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు నక్కల మాధవ రెడ్డి 10000 రూపాయలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుగ్గ మనోజ్ కుమార్ 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గోలిగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కంచి రాములు, కొంతం వెంకట్ రెడ్డి, పైళ్ల నర్సిరెడ్డి, పులిగిల్ల గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పల్సం భాస్కర్, ఉపాధ్యక్షులు వాకిటి సంజీవరెడ్డి, జక్కడి చంద్రారెడ్డి, కొమ్మిడి వెంకట్ రెడ్డి, బుగ్గ పరంధామ, పర్వతం రాజు బుగ్గ శ్రీనివాస్ పల్లెర్ల స్వామి, మెరుగు కృష్ణ, బుగ్గ నాగరాజ్, కళ్లెం జంగారెడ్డి, బుగ్గ మల్లేశం, కంబాలపల్లి శ్రీశైలం, ఎస్.కె లతీఫ్ వరకాంతం కృష్ణారెడ్డి పర్వతం బాల నరసయ్య బండారి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రథమ స్థానంలో నిలవడం అభినందనీయం



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి విశ్రాంత ఉద్యోగుల క్రీడా సాహిత్య సంస్కృతిక పోటీలలో పద్యాల పోటీల విభాగంలో జగన్మోహన్ రావు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం పట్ల శ్రీమన్నారాయణ కాలనీ రచ్చబండ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం పట్టణంలోని వారి నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలుపి ఘనంగా సన్మానించారు. మునుముందు జరిగే క్రీడా పోటీల్లో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బొడ్డు వీరయ్య, మట్టపల్లి రావు, కస్తూరి రాములు, కేతిరెడ్డి రామిరెడ్డి, బెల్లంకొండ గోవర్ధన్, రామినేని సత్యనారాయణ, చామర్తి బ్రహ్మం, గంగిరెడ్డి వెంకటరెడ్డి, డోర్నిస్,నక్క చంద్రం, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వివోఏల ముందస్తు అరెస్ట్

భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (యం) మండలం గ్రామ సంఘం సహాయకుల (వివోఏ) సమస్యల సాధనకై రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఛలో హైదరాబాద్ తరలివెళ్లకుండా వివోఏలను ఆత్మకూర్ (యం) పోలీస్ స్టేషన్ పరిధిలో ముందస్తు అరెస్ట్ చేయడం చేయడం జరిగింది. అరెస్ట్ అయిన వారిలో వివోఏల సంఘం నాయకులు వేముల నర్సింహ్మా, మొలుగురి శిరీష,తవిటి స్వప్న, పాశం శ్యామలలు ఉన్నారు.



# స్వర్ణగిరిలో శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామివారికి ఏకాదశి సందర్భంగా నవ కలుష పంచామృతాభిషేకాన్ని అర్చక స్వాములు నిర్వహించారు. అనంతరం అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళ తాళాల మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలతో తోమాల సేవను ఘనంగా నిర్వహించినారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని అధిక సంఖ్యలో భక్తులు తిలకించి ఆనంద పరవశులైనారు.

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు సన్మానం



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను యాదాద్రి జిల్లా రేషన్ డీలర్ అధ్యక్షులు ఎలగల రాజయ్య ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అసెంబ్లీలో రేషన్ డీలర్ల గురించి మాట్లాడినందుకు ఐలయ్యకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శాలువాతో ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల శంకరన్న, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మొగలిపాక రమేష్, జిల్లా అధ్యక్షులు మన్య యాదగిరి, మండల అధ్యక్షులు గంగాదేవి మహేష్, మండలాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# హత్యను ఖండిస్తూ న్యాయవాదుల విధుల బహిష్కరణ

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః హైదరాబాద్‌లో న్యాయవాది ఇజ్రాయిల్ దారుణ హత్యను ఖండిస్తూ మంగళవారం స్థానిక కోర్టులోని న్యాయవాదులు విధులు బహిష్కరించి న్యాయస్థానం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదులకు రక్షణ లేకుండా పోయిందని, వెంటనే న్యాయవాదుల చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. విచక్షణ రహితంగా న్యాయవాది హత్యకు పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. బార్ అసోసియేషన్ తీర్మాన కాపీలను సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాం కుమార్‌కు అంద చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జక్కుల నాగేశ్వరరావు, న్యాయవాదులు శ్రీనివాసరావు, రవికుమార్, మూర్తి, యాదగిరి, సురేష్, అంజయ్య, నాగార్జున, శ్రీనివాసరావు, వెంకటేష్ నాయక్, ప్రశాంత్‌యాదవ్, వెంకటేశ్వర్లు, సైదులు,అంజయ్య,చంద్రయ్య, వెంకయ్య, వెంకటరెడ్డి, అడవిరాముడు, మోహన్, రమేష్,సతీష్ పాల్గొన్నారు.



దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఆహ్వానం



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొముయ్య 98వ జయంతి సందర్భంగా ఏప్రిల్ 3న మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన కొమురయ్య విగ్రహావిష్కరణకు రావల్సిందిగా కోరుతూ అలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ కమిటి చైర్మన్ సోమ్ రమేష్ కురుమ, సలహాదారులు జాన సత్యనారాయణ కురుమ,మండల కరుమ అధ్యక్షుడు సోమ ముత్యాలు,ప్రధాన కార్యదర్శి గూడె శ్రీశైలం కురుమ,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీవో స్పెషల్ డ్రైవ్



మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్ః పట్టణంలోని ఆర్టీవో వీరస్వామి మంగళవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీవో ఇన్సూరెన్స్, ట్యాక్స్, సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనాలకు సంబంధించి పత్రాలు లేకుండా ఎవరైనా రోడ్లపై ఇష్టానుసారంగా వాహనాలు నడిపితే అట్టి వాహనాలకు జరిమానా విధించడంతో పాటు వాహనాలు సీజ్ చేసి వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాహనదారులందరూ సరైన పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. ఆయన వెంట ఆర్టీవో సిబ్బంది సుధాకర్ ఉన్నారు.

# చికిత్స పొందుతూ ఒకరు మృతి

కనగల్,మేజర్‌న్యూస్ః మండలంలోని లింగోటం గ్రామ శివారులోని రైస్‌మిల్లు వద్ద అనుముల మండలం పులిమామిడి గ్రామానికి చెందిన రాసమళ్ళ రామలింగయ్య (47) ఈ నెల 23న ఆదివారం మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఇందుకు సంబందించి కనగల్ ఎస్ఐ విష్ణుమూర్తి తెలిపిన వివరాలీలా ఉన్నాయి. రామలింగయ్య ఆదివారం ఉదయం తన స్వంత ఊరు అయిన పులిమామిడి నుంచి మోటరు సైకిల్‌పై నల్లగొండలో చదువుతున్న కుతూరు అయిన నవ్య వద్దకు వెల్లాడు. తిరుగు ప్రయాణంలో నల్లగొండ- సాగరోడ్డు మార్గమధ్యలోని లింగోటం గ్రామ సమీపంలోని రైసుమిల్లు వద్ద తన స్వంత బైక్ అదుపు తప్పి రోడ్డుపై పడి తీవ్రగాయాలు అయ్యాయి. దీంతో అతనిని అక్కడే ఉన్న కొంత మంది భాటసారులు గమనించి 108కు సమాచారం ఇవ్వగా అతనిని ఓ ప్రవేటు ఆసుపత్రికి తరలించగా అక్కడ పరిస్థితి వషమించడంతో అతనిని హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు ఎస్ఐ వివరించారు. మంగళవారం పోస్టుమార్టం తరువాత మృత దేహంను కుటుంబ సభ్యులకు అందజేసారు. రామలింగయ్య భార్య యాదమ్మ పీర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు పేర్కోన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పరిరక్షణ కోసం 28న ఏఐటీయూసీ చలో ఢిల్లీ

### - పల్లా దేవేందర్ రెడ్డి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్



భువనగిరి, మేజర్‌న్యూస్ : భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పరిరక్షణ కోసం ఈ నెల 28వ తేదీన ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం భువనగిరిలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం దాసరి లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి దేవేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డు ఈరోజు సమస్యల నిలయముగా మారిందని ఆరోపించారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఏఐటియుసి నిరంతరం అండగా నిలిచి పోరాడుతుందని అన్నారు. గత కొన్ని నెలలుగా కార్మికులకు డబ్బులు ఇవ్వడం లేదని ఆన్లైన్లో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పరిష్కరించడంలో లేబర్ డిపార్ట్మెంట్ వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఆన్లైన్ అప్డేట్ పేరుతో కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. కార్మికులు రోజుల తరబడి లేబర్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్లైన్ అప్డేట్ పేరుతో గత ఆరు నెలలుగా కార్మికులను ఆఫీస్ చుట్టూ తిప్పుకుంటూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కార్మిక సంక్షేమ బోర్డులో జమ కావాల్సిన సెస్సు సక్రమంగా వసూలు చేయకపోవడం వల్ల కార్మిక సంక్షేమ నిధులు పెరగడం లేదని అన్నారు. సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు మెడికల్ చెకప్ ల పేరుతో జరుగుతున్న ఆర్థిక దోపిడి పై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాల వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సంక్షేమ బోర్డును ఎత్తి వేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని దాని రక్షించుకోవాల్సిన బాధ్యత కార్మికుల పై ఉందని అన్నారు. కార్మిక వ్యతిరేక విధాలు తిప్పికొట్టేందుకు ఈ నెల 28న ఢిల్లీలో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు బోలగాని సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, సహాయ కార్యదర్శి బీరకాయల మల్లేష్, కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, నాయకులు చేరాల లింగయ్య, కొల్లూరి మల్లేష్, దుబ్బాక సంజీవ, జహంగీర్, బాలరాజు, సందయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి జూడో పోటీలకు పంజాల తేజస్విని ఎంపిక

బీబీనగర్,మేజర్,న్యూస్ః మార్చి24న హైదరాబాద్‌లోని సర్వోద్దీన్ ఓవైసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి జూడో ట్రయల్స్‌లో యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ మండలకేంద్రానికి చెందిన పంజాల తేజస్విని ఉత్తమ ప్రతిభ కనపర్చి గోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయి జూడో పోటీలకు ఎంపికైనారు.ఆమోతో పాటు ఆకాంక్ష రజత పథకం,అవినీష్ కాంస్య పథకం సాధించి జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా జిల్లా జూడో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి షేక్ సోహెల్ మాట్లాడుతూ జూడో ట్రయల్‌లో ఉత్తమ ప్రతిభను కబనర్చిన పంజాల తేజస్విని ఈనెల 28న డెహ్రాడూన్ జరగనున్న జాతీయ స్థాయి జూడో పోటీల్లో పాల్గొననున్నారని తెలిపారు.విజేతలకు రాష్ట్ర జూడో అధ్యక్షుడు కైలాస్ యాదవ్,రాష్ట్ర జూడో అసోసియేషన్ కార్యదర్శి అజీజ్,భువనగిరి జిల్లా జూడో అసోసియేషన్ అధ్యక్షుడు రాకేష్ ప్రత్యేకంగా అభినందించారు.



# గ్రామాలలో మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః గ్రామాలలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పోరగ్రామాలలో పేరుకపోయిన మౌలిక ాబాట కార్యక్రమంలో మంగళవారం పట్టణంలోని తహసీల్ధార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిచి డిటి నాగేందర్‌కు వినతిపత్రం అందచేశారు. సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఈ నెల 10 నుండి 22 గ్రామాలలో సిపిఎం పోరుబాటలో భాగంగా మండల స్థాయిలో గ్రామవార్డులో సర్వే నిర్వహించామన్నారు. సర్వేలో ప్రజల మౌలిక సమస్యలు,ఆరుగ్యారెంటీల హామీల గురించి దష్టికి వచ్చినట్లు తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రైతుబంధు, రుణమాఫీ, కౌలురైతులకు ఇస్తామన్న సహాయం సహాయం సక్రమంగా అందడం లేదన్నారు.అమరవరం నుండి బక్కమంతుల గూడెం వరకు లింకురోడ్డును ఏర్పాటు చేయాలన్ని, శ్రీనివాసపురంలో పశువుల హాస్పటల్ ఏర్పాటు చేయాలన్నారు. లక్కవరం,బూరుగడ్డ, కరక్కాయల గూడెం గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వెంకటరెడ్డి, బ్రహ్మం,సైదులు, శ్రీను, వెంకటచంద్ర,లక్ష్మి, నాగమ్మ,ఖాసీం,నరసింహా ,గోపరాజు, వెంకటరెడ్డి,అరుణ, రహీం, సీతారాములు పాల్గొన్నారు.

# వృత్తిదారుల సంక్షేమానికి బడ్జెటులో సరిపడా నిధులు కేటాయించాలి

### - మద్దెపురం రాజు




భువనగిరి, మేజర్‌న్యూస్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వృత్తిదారుల సంక్షేమానికి బడ్జెటులో సరిపడా నిధులు కేటాయించాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం భువనగిరిలోని జ్యోతీభా పూలే విగ్రహం వద్ద జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నేషనల్ లైవ్ స్టాక్ మిషన్, రాష్ట్ర ప్రభుత్వ గొర్రెల పంపిణీ పథకాలకు సరిపడా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి స్వయంగా చూస్తున్న పశుసంవర్ధకశాఖ కేటాయింపులు తగ్గిస్తే జీవాల సంరక్షణకు ఏ మాత్రం సరిపోయే అవకాశం లేదని విమర్శించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాలికొదిలి రాష్ట్ర బడ్జెటులో గొల్ల కురుమలను మొండి చేయి చూపారని విమర్శించారు.ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరానికి మొత్తం 3,04,965 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టగా ముఖ్యమంత్రి చేతిలో ఉన్న పశు సంవర్ధక శాఖకు బడ్జెట్‌లో కేవలం 1,674 కోట్ల రూపాయలు ప్రతిపాదించారు. ఈ శాఖకు 2023-2024లో 2,035కోట్లు కేటాయించగా గత 2024-2025 సంవత్సరంలో 65కోట్లు తగ్గించి 1,970 కోట్లు కేటాయించారు. ఈ సంవత్సరం గత సంత్సరం కంటే కూడా 1,803 తగ్గించి 1,674 కోట్ల రూపాయలు కేటాయింపులు చేశారు.ఈ మూడేండ్ల కాలం పరిశీస్తే మొత్తం బడ్జెట్ 60వేల కోట్ల పెంచగా పశుసంవర్ధక శాఖకు మాత్రం 361 కోట్లు తగ్గించారు. కేటాయింపులే ఈ విధంగా ఉంటే నిధుల విడుదల, ఖర్చు చేసే నాటికి ఇంకా ఎన్ని కోతలు పెడుతారో అర్థం కాని పరిస్థితి. కేటాయించిన 1,674 కోట్ల రూపాయలలో కూడా పశుసంవర్ధక, మత్స్యశాఖల ఉద్యోగుల జీతభత్యాలకు కార్యాలయాల నిర్వహణకే ఎక్కువ మొత్తం ఖర్చవుతుంది. ఇక మిగిలిన వాటిల్లో మామిడిపల్లిలో నిర్మితమవుతున్న పశు వైద్య టీకా ఉత్పత్తి కేంద్రానికి ?100కోట్లుగా, మేలు జాతి పశువుల అభివృద్ధి కోసం కంసాన్‌పల్లిలో క్రొత్త ఫ్రోజెన్ సెమన్ బుల్ స్టేషన్ నిర్మాణానికి 21.06 కోట్లు, కొహెడలో ఎక్స్‌పోర్ట్ ఓరియెంటెడ్ హెూల్ సేల్ చేపల మార్కెట్‌కు 47 కోట్లు వ్యయం చేయనున్నారు. పాడిరైతుల ప్రోత్సహకానికి 4.20కోట్లుగా విభజించారు.పశువుల ఆరోగ్య సంవరక్షణను గాలికొదిలేసి కేవలం 6.25కోట్లుగా చూపారు. ప్రగతిపద్దుల్లో మత్స్యకారుల అభివృద్ధికి ప్రత్యేకంగా 12కోట్లు విభజింపి చూపారు. గొర్రెల పెంపకందార్ల ఊసేలేదు. గొర్రెల పెంపకందార్ల ఫెడరేషన్‌కు ఒక్క పైసా ఇవ్వలేదు. గొల్లకురుమ ఆత్మగౌరవ భవనాలకు ఒక్క రూపాయి కేటాయించలేదు. యాదవ కార్పోరేషన్‌కు 50 కోట్లు కేటాయింపులు చూపారు. కానీ దేనికి ఖర్చు చేస్తారనే వివరణ లేదు. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ అనుబంధ రంగాల్కెన పాడి పరిశ్రమ, గొర్రెల పెంపకానికి నిధులు కేటాయించకుండా, గ్రామీణ అభివృద్ధి ఎలా సాధ్యం అవుతుంది అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బడ్జెట్‌ను సవరించి పశుసంవర్ధక శాఖకు నిధులు కేటాయింపులు పెంచాలి.ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన రెండో విడుత గొర్రెల పంపిణీ నగదు బదిలీ కోసం, గొర్రెల భీమా,ప్రమాదాల్లో మరణించే గొర్ల కాపరులకు ఎక్స్‌గ్రేషియో, కాపరులకు పెన్షన్, జీవాలకు షెడ్లు, ఫెడరేషన్‌కు నిధులు, నూతన పశువైద్యశాలల నిర్మాణం కోసం ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. లేనిచో గొర్రెల కాపరుల ఆగ్రహాన్ని చవి చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సిహ్మ, అధ్యక్షులు దయ్యాల నర్సిహ్మ, ఉపాధ్యక్షులు బుడమ శ్రీశైలం, సహాయ కార్యదర్శి ఎల్లంల సత్యనారాయణ, కొండె శ్రీశైలం, జిల్లా కమిటీ సభ్యులు గంగదేవి జంగయ్య, తెల్దారి మల్లేష్, నారి వెంకటేష్, క్యాసాని నవీన్, దేవునూరి బాలయ్య, చలమందరాజు, జాన చంద్రయ్య, ఎరబోయిన వెంకటేష్, జాన మల్లేష్ పాల్గొన్నారు.

# ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## స్థానిక సమస్యలను పరిష్కరించాలి ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య

చింతపల్లి, మేజర్‌న్యూస్ : మండలంలోని వివిధ గ్రామాల్లో సాగు చేసుకొంటున్న రైతులందరికీ బ్యాంకు రుణాలు ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, నారి ఐలయ్య ప్రభుత్వాన్ని, డిమాండు చేశారు. మంగళవారం చింతపల్లి మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నారీ ఐలయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ వింజమూరు, కురంపల్లి, వివిధ గ్రామాల్లో తీవ్రమైన మంచినీటి సమస్య ఏర్పడిందని, వెంటనే అట్టి సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు. చింతపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో ఉపాధి పనులు జరుగుతున్న పనిచోట కనీస సౌకర్యాలు కల్పించడం లేదని, ముఖ్యంగా పని చేసి ఆరు వారాలు దాటినా వేతనాలు ఇవ్వకపోవడం మూలంగా కార్మికుల తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల ముందు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుబంధు, రుణమాఫీతో పాటు ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన వ్యవసాయ కార్మికులందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో ప్రతి కుటుంబానికి 12,500 ఇస్తానని, అలాగే అర్హత కలిగిన పేదలందరికీ పెన్షన్లు, రేషన్ కార్డులు ఇస్తామని చెప్పి నేటికీ సంవత్సర దాటిన ఏ ఒక్కరికి ఇవ్వలేదని వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. 2005 సంవత్సరంలో అటవీ హక్కుల చట్టం యూపీఏ వన్ ప్రభుత్వంలో వామపక్షాల పోరాటాల ఫలితంగా వచ్చిందని గతంలో అడవి హక్కుల పత్రాలు పోడు భూములు, సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు హక్కు



పత్రాలు ఉన్నవారికి బ్యాంకు రుణాలు ఇవ్వడం జరిగిందని, ఇప్పుడు భూములు ఆన్లైన్‌లో వస్తలేదని బ్యాంకు వాళ్లు తిరస్కరిస్తున్నారు. బ్యాంకు గైడ్లైన్స్ ప్రకారం రైతులు పంటలు వేసుకుంటున్నట్లు ఎమ్మార్వో ఎంజాయ్‌మెంట్ సర్టిఫై చేస్తే బ్యాంకు రుణాలు ఇవ్వచ్చు. దీంతోపాటు రైతు భరోసా, రుణమాఫీ ఇవ్వటం లేదని, తెలియజేశారు. నల్లగొండ జిల్లాలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన ప్రభుత్వమిచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా జరుగుతుందని, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మండల వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలు వచ్చిన సమస్యలపై తహి సిల్దార్‌కు మెమొరండం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనందు, మండల కార్యదర్శి ఉడుగుండ్ల రాములు, మండల కమిటీ సభ్యులు పోలె యాదయ్య, ఆరకంటి పెద్దయ్య, కడారి బాలయ్య, వెంకటయ్య, కృష్ణయ్య, ఆరెకంటి శీను, అయితపాక యాదయ్య, ఏర్పుల మైదయ్య పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సన్నాహాలు



రాజపేట, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ పథకం కింద ఇళ్లు నిర్మించేందుకు సన్నహాలు వేగవంతం చేసింది. రాజపేట మండలం బూరుగుపల్లి గ్రామాన్ని పైలట్ గ్రామంగా ఎంపిక చేయగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం మండల ప్రత్యేక అధికారి శాంతి నిర్మల బూరుగుపల్లి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులు నిర్మించుకునే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు సంబంధించి లబ్ధిదారులు, మేస్త్రీలకు సలహాలు సూచనలు ఇచ్చి ఇళ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగవేణి, ఎంపీఓ కిషన్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# నెల్వలపెల్లి ప్రధానోపాధ్యాయుడు సస్పెన్షన్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం, పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను మానసికంగా వేధింపులకు గురి చేయడంతో మండలంలోని నెలవలపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఎస్.వేణుగోపాల్‌ను జిల్లా విద్యాశాఖ అధికారులు సస్పెండ్ చేసినట్లు చింతపల్లి విద్యాధికారి ఎంఈఓ నిరుడు అంజయ్య తెలిపారు. పాఠశాల నిబంధనలు పాటించక పోవడం, ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయకపోవడం, పాఠశాల సమయంలో విద్యార్థుల సినిమాకు తీసుకెళ్లడం, వారికి తినుబండారాలు తినిపించడం వంటి చర్యలకు పాటుపడడంతో విచారించిన అధికారులు సస్పెండ్ చేసినట్లు ఎంఈఓ తెలిపారు. సోమవారం పాఠశాలకు వెళ్లి ప్రధానోపాధ్యాయులు ఎస్.వేణుగోపాలకు సస్పెన్షన్ లేఖన అందించినట్లు ఎంఈఓ అంజయ్య తెలిపారు.

# బీసీల రిజర్వేషన్ల బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందడం పట్ల హర్షం



కోదాడ, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని మరొకసారి రుజువైందని కాంగ్రెస్ పార్టీ బీసీ సంఘం రాష్ట్ర నాయకులు ఈదుల కృష్ణయ్య యాదవ్ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలో బీసీ సంఘం నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. భారత్ జోడో యాత్ర,ఎన్నికల హామీలో భాగంగా కామారెడ్డి డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేపట్టి అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టడం దానికి ప్రతిపక్షాలు ఆమోదించడం హర్షనీయమన్నారు. గత ప్రభుత్వాలు బీసీలను కేవలం ఓటు బ్యాంకింగ్ గానే వాడుకొని వారి సంక్షేమాన్ని గాలికి వదిలేసారని,ఈ దేశంలో మెజార్టీ ప్రజలుగా ఉన్న బీసీలను గుర్తించింది కాంగ్రెస్ పార్టీ నే అన్నారు. కాంగ్రెస్ పార్టీకి బీసీలు ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి పోన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతికి బీసీ సంఘాల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో పార్లమెంటులో కూడా అన్ని రాజకీయ పార్టీలు సహకరించి బిసి రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలపాలన్నారు. ఈ సమావేశంలో పెరిక సంఘం రాష్ట్ర నాయకులు రామినేని శ్రీనివాసరావు, ముదిరాజ్ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాసు ముదిరాజ్, గౌడ సంఘం నాయకులు మట్టపల్లి శ్రీనివాస్ గౌడ్, యాదవ సంఘం నాయకులు చిమాట శ్రీనివాస్, దళిత సంఘం నాయకులు మంద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్రమైన వేతన ఒప్పందం కోసం కార్మికులు ముందుకు రావాలి

## ఐఎన్‌టియుసి నాయకులు ప్రకాష్ గౌడ్ పిలుపు

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ లిమిటెడ్ కంపెనీలో మార్చి 29న జరగనున్న కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికలలో హెచ్‌ఎంఎస్, ఐఎన్టియుసి, టి ఎన్ టి యు సి కార్మిక సంఘాలు బలపరిచిన సి ఐ టి యు ఉదయించే సూర్యుని గుర్తుపై కార్మిక వర్గం అధిక సంఖ్యలో ఓట్లు వేసి గెలిపించాలని ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రీమియర్ ఎక్స్ ప్లోజీవ్స్ అధ్యక్షులు ప్రకాష్ గౌడ్ కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం నాడు కంపెనీ ఆవరణలో కార్మికులను కలిసి మాట్లాడుతూ గతంలో గుర్తింపు సంఘంగా ఐఎన్‌టియుసి మద్దతుతో ఎన్నికైన బిఎంఎస్ యాజమాన్యంతో జరిగిన వేతన ఒప్పందంలో యాజమాన్యం ఒప్పుకున్న డబ్బుల నుండి రాత్రికి రాత్రే రెండు లక్షల రూపాయలు తగ్గించి కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేశారని గుర్తు చేశారు. కంపెనీలో గుర్తింపు సంఘం గా ఉన్న బిఎంఎస్ యాజమాన్యంతో లోపాయి కారి ఒప్పందం కుదుర్చుకొని కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేస్తున్నారని ఆరోపిస్తూ, టిఆర్ఎస్ కెవి సంఘాన్ని ఏర్పాటుచేసే సమయంలో మరణించిన కార్మిక కుటుంబాలకు ఉపాధి అవకాశాలు, వైద్య సేవల కోసం కృషి చేస్తామని చెప్పిన నేతలు వారు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా కార్మికులకు అదనపు భారాన్ని పెంచారని ఆరోపించారు. టిఆర్ఎస్కెవి నాయకునిగా పనిచేస్తున్న వట్టిపల్లి వెంకటయ్య యూనియన్ అధ్యక్షులు గొంగిడి మహేందర్ రెడ్డిని వేతన ఒప్పందంపై కలిసి చర్చించేందుకు వెళుతుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణిస్తే కనీసం వెంకటయ్యకు న్యాయం చేయకపోగా, వెంకటయ్యకు న్యాయం కోసం ఆందోళన చేసిన కార్మికులపై అక్రమ కేసులు బనాయించిన ఘనత గొంగిడి మహేందర్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు. మహేందర్ రెడ్డికి కార్మిక చట్టాలపై అవగాహన లేకపోవడంతో కార్మికులకు ఎంతగానో ఉపయోగపడే పిఎఫ్ సీలింగ్, ఈడిఐఎల్, బోనస్ కోతలు పెట్టి కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక వర్గానికి సమగ్రమైన వేతన ఒప్పందం చేసి, గత వేతన ఒప్పందాలలో కోల్పోయిన హక్కులను తిరిగి పునరుద్ధరించేందుకు రానున్న గుర్తింపు ఎన్నికలలో కార్మిక వర్గం సిఐటియు ఉదయించే సూర్యుని గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి గౌరవ అధ్యక్షులు సుడుగు జీవన్ రెడ్డి, సిఐటియు ప్రధాన కార్యదర్శి చెక్క రమేష్, హెచ్ఎంఎస్ నాయకులు



కర్రె సత్యనారాయణ, ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి పాపకారి రాజిరెడ్డి, టిఎన్టియుసి నాయకులు రేగు బాలనర్సయ్య, పాల్గొన్నారు.

# ఎండిపోతున్న పచ్చని పైర్లు

## ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు



సంస్థాన్ నారాయణపురం మేజర్ న్యూస్ః పచ్చని పైర్లు ఎండిపోతున్నాయి. పోలాలు నెర్రెలు బారుతున్నాయి. భూగర్భ జలాలు అడుగంటడం బోర్లు వట్టిపోతుండడంతో రైతులు ఆందోళన పడుతున్నారు. కండ్ల ముందే పంట వాడిపోతుండడంతో కన్నీరుమున్నీరవుతున్నారు. నారాయణపురం మండలంలో ఈ పరిస్థితే నెలకోన్నది. పోట్టకోచ్చిన వరి ఎండిపోతుండడంతో రైతులు కన్నీరు పెడుతున్నారు. ట్యాంకర్లతో నీళ్లు పడుతూ పంటను కాపాడుకునేందుకు భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. నారాయణపురం మండలంలోని జనగాం గ్రామానికి చెందిన బైకాని యాదయ్య రైతులకు రెండు ఎకరాల్లో వరి సాగు చేశారు. ప్రస్తుతం అది పొట్ట దశకు వచ్చింది. ఇంకో పక్షం రోజులు నీళ్లు పెడితే పంట చేతికోస్తుంది. కానీ భూగర్భ జలాలు అడుగంటి బోర్లు ఎత్తిపోయాయి. దీంతో రెండు ఎకరాల్లో సాగు చేసిన వరి ఎండిపోయింది. మిగిలిన ఎకరం వరి కాపాడుకునేందుకు యాదయ్య భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. పోట్ట దశలో ఉన్న పంటను ఎలాగైనా కాపాడుకోవాలన్న ఉద్దేశంతో ట్యాంకర్ ద్వారా నీళ్లు పెడుతున్నారు. ఇందుకోసం నిత్యం రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. మరో 15 రోజులు నీళ్లు పెడితే పంట చేతికోస్తుందని రైతులు చెబుతున్నారు. అయితే ఇప్పటిదాకా పెట్టిన పెట్టుబడి కూడా తిరిగి రాదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండిపోయిన పోలాలను సర్వే చేసి ప్రభుత్వం పరిహారం చెల్లించాలని ఆయన కోరుతున్నాడు.

# శ్రీచాంపులాల్ జాతర బహిరంగ వేలం పాట



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని పులితండలో గల చాంపులాల్ ఆలయం వద్ద ఏప్రిల్ 10, 11వ తేదీల్లో రెండు రోజుల పాటు జరగనున్న శ్రీశ్రీశ్రీ చాంపులాల్ స్వామి జాతరలో వివిధ రకాల వ్యాపారాలు నిర్వహణకు ప్రారంభమైన బహిరంగ వేలం పాటలు మంగళవారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తలనీలాల సేకరణకు గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూర్‌కు చెందిన జగన్నాదం కాటయ్యకు రూ.28వేలకు దక్కించుకున్నారు. కొబ్బరికాయలు అమ్ముకొనుటకు గాను జాన్‌పహాడ్‌కు చెందిన బానోతు సురేష్ రూ.31వేలకు దక్కించుకున్నట్లు గ్రామ పంచాయితీ కార్యదర్శి స్రవంతి తెలిపారు. మిఠాయిలు, వరి పేలాలు, విక్రయ హక్కు కోసం సరైన వేలం పాటలు రాకపోవడంతో వాయిదా వేసినట్లు తెలిపారు. మిఠాయి, వరి పేలాలను ఈ నెల 28న వేలం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రాజశేఖర్ రావు, ఎంపిఓ దయాకర్‌రావు, పంచాయితీ కార్యదర్శులు గ్రీష్మ, అరవింద్, సైదులు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# చిరువ్యాపారులను ఆదుకోవాలి

చౌటుప్పల్,మేజర్‌న్యూస్ః పట్టణంలోని సర్వీర్ రోడ్డుకు ఇరువైపుల ఉన్న చిరువ్యాపారులను ఆదుకోవాలని సిపిఎం పట్టణ కార్యదర్శి గోశిక కరుణాకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో జరిగిన సిపిఎం పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికై సిపిఎం పోరుబాలో భాగంగా 20 వార్డులో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇరువైపుల ఉన్న చిరువ్యాపారంతో జీవనం సాగిస్తున్న వ్యాపారులకు ప్రత్యామ్నాయంగా గత ప్రభుత్వం తంగడపల్లి రోడ్డులో గల అటవీశాఖ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కు శంకస్థాపన చేసి అందులో చిరువ్యాపారులకు అన్ని వసతులతో భవన నిర్మాణాన్ని ప్రారంభించి అసం పూర్తిగా పనులు మధ్యలో ఆగిపోవడం జరిగిందని వాపోయారు. సత్వరమే పనులు పూర్తి చేసి చిరువ్యాపారులకు అందే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో బత్తుల దాసు, స్వామి,ఆకుల ధర్మయ్య, పర్ణ ధర్మారెడ్డి, బాతరాజు దశరథ, బొడ్డు అంజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జంగయ్య, కృష్ణ, రాములు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న నిందితుల అరెస్టు

## – నలుగురిపై రౌడిషీట్ నమోదు

## –డియస్పీ రాజశేఖర్‌రాజు



మిర్యాలగూడటౌన్,మేజర్ న్యూస్ః పిడిఎస్ బియ్యాన్ని చిరువ్యాపారుల దగ్గర నుండి తక్కువ ధరకు రేషన్ కొనుగోలు చేసి అట్టి బియ్యాన్ని ఆంధ్రా ప్రాంత వ్యాపారులకు అక్రమ రవాణా చేస్తున్న నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డియస్పీ రాజశేఖర్‌రాజు తెలిపారు. మంగళవారం డియస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మందపాటి నరేందర్, మాదినేటి చంద్రశేఖర్, దేవరకొండ అమ్మోరు, అప్పారావులు గత కొంత కాలంగా చిల్లర వ్యాపారుల నుండి పది రూపాయలకు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి ఆంధ్రా ప్రాంతానికి చెందిన కోళ్లఫారం వ్యాపారస్తులకు అధిక ధరకు అమ్మి అక్రమంగా లాభం గడిస్తున్నారు. ఈ నెల 21వ తేదీన ఉదయం 11 గంటల సమయంలో ఎస్ఐ తన సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఆగివున్న బోలెరో వాహనం ఏపి 02 డబ్ల్యూ 1831 నె ంబర్ గల లారీ అనుమాస్పదంగా ఉండటంతో అట్టి వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 66 క్వింటాల పిడిఎస్ బియ్యం ఉన్నాయి. పోలీస్ వారిని చూసి అందులో ఉన్న వారందరూ పారిపోగా లారీ డ్రైవర్ అయిన దేవరకొండ అమ్మోరును పట్టుకోవడం జరిగింది. లారీలోని బియ్యం స్వాధీనం చేసుకుని అతనిని రిమాండ్‌కు తరలించారు. విచారణ నిమిత్తం పోలీస్ కస్టడిలోకి తీసుకుని లోతుగా విచారించగా మందపాటి నరసింహారావు, మందపాటి నరేందర్, మాదిశెట్టి అప్పారావులకు పిడిఎస్ బియ్యం వ్యాపారంలో ప్రమేయం ఉందని తెలిపారు. కాగా ముగ్గరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ తరలించి రౌడీషీట్ నమోదు చేశారు.నిందితులంతా ఆంధ్ర ప్రాంతం దాచేపల్లికి చెందిన వారిగా గుర్తించామన్నారు. పిడిఎస్ బియ్యం కేసులో పాత నేరస్తుల పాత్ర కూడా ఉందని దానికి అనుగుణంగా మరింత లోతుగా విచారణ జరుగుతుందని తెలిపారు. కేసులను చాకచాక్యంగా చేధించిన రూరల్ సిఐ పిఎస్ ప్రసాద్, ఎస్ఐ లక్ష్మయ్య, హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్‌రెడ్డి, కానిస్టేబుల్ నాగరాజులను డియస్పీ రాజశేఖర్ అభినందించారు.

# హామీలను నెరవేర్చకుంటే ఉద్యమిస్తాం

మిర్యాలగూడటౌన్, మేజర్‌న్యూస్ ః కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకుఏ ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చకుంటే రానున్న పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని సిపిఎం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ, తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేయాలన్నారు. రైతాంగానికి రూ.2800 గిట్టుబాటు ధర చెల్లించి పట్టణ ప్రాంతంలో ఉపాధిహామీ పనులు ప్రా రంభించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ నుండి చిన్నకొండూరు వరకు డబుల్‌రోడ్డు నిర్మించాలి

చౌటుప్పల్,మేజర్‌న్యూస్ః చౌటుప్పల్ నుండి చిన్న కొండూరు వరకు డబుల్‌రోడ్డు నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి గంగాదేవి సైదులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.మంగళవారం మండల పరిధిలోని సిపిఎం చిన్నకొండూరు గ్రామశాఖ ఆధ్వర్యంలో సిపిఎం పోరుయాత్రలో భాగంగా చిన్నకొండూరులో పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మశానవాటికకు సిసిరోడ్డు నిర్మించాలని,గ్రామాలలో ఉన్నటువంటి డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సిసిఎం గ్రామశాక కార్యదర్శి చింతల సుదర్శన్,మండల కమిటీ సభ్యులు చెరుకు లక్ష్మమ్మ, నాయకులు ఇబ్రహీం, రమేష్, లింగస్వామి, శ్రీకాంత్, మల్లయ్య, నర్సిరెడ్డి, యాదగిరి,కోటయ్య, మధు పాల్గొన్నారు.

# ఇజ్రాయిల్ హత్యకు నిరసనగా న్యాయవాదుల ధర్నా

చౌటుప్పల్,మేజర్‌న్యూస్ః రంగారెడ్డి జిల్లా కోర్టు సీనియర్ న్యాయవాది ఇజ్రాయిల్ హత్యకు నిరసనగా చౌటుప్పల్ కోర్టు ముందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయ వాదులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా బార్ అస్సోయేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్ రోజురోజుకు న్యాయవాదుల మీద దాడులు,హత్యలు పెరిగిపోతున్నాయని, వెంటనే ప్రభుత్వం స్పందించి న్యాయవాదులకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయవాది ఇజ్రాయిల్ మృతికి కారణమైన దస్తగిరిని వెంటనే శిక్షించాలని కోరారు. కొయ్యలగూడెం గ్రామానికి చెందిన న్యాయవాది గడ్డం యాదగిరి గుండెపోటుతో అకాల మరణం మృతి చెందడం బాధా కరమన్నారు.కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాపోలు వేణు, ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్, జల్లా రమేష్,జక్కర్తి శేఖర్,స్వాతి,సత్తిరెడ్డి, మోహన్, భిక్షపతి, వెంకటచలపతి,రాధాకృష్ణ, నరసింహా రెడ్డి,జంగయ్య,పరమేష్,రవీందర్ పాల్గొన్నారు.

# 40 శాతం రాయితీపై మహిళా రైతులకు వ్యవసాయ పనిముట్లు

చౌటుప్పల్,మేజర్‌న్యూస్ః వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా మహిళా రైతులకు ఎస్ఎమ్ఎఎమ్ పథకం ద్వారా 40 శాతం రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల రైతులు దరఖాస్తు ఫారం, పట్టాదారు పాస్‌పుస్తకం జీరాక్స్, ఆధార్‌కార్డు జిరాక్స్, ట్రాక్టర్ ఆర్‌సి జిరాక్స్(ట్రాక్టర్ సంబంధిత పనిముట్లకు మాత్రమే) పాస్‌పోర్టు సైజు ఫోటోతో మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఇవ్వాలని కోరారు. పట్టాదారు పాస్ బుక్ మహిళా పేరుమీద ఉండాలన్నారు. కేటగిరీల వారీగా అందుబాటులో ఉన్న పనిముట్లు 5 బ్యాటరీ స్ప్రేయర్స్, 5 పవర్ స్ప్రేయర్స్, 3 రొటర్ వేటర్స్, 2 డిస్క్ హార్రోస్ పూర్తి వివరాలకు మండల విస్తరణ అధికారి, మండల కార్యాలయంలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

# ఆరుగ్యారెంటీలను అమలు చేయాలి

దామరచర్ల,మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారెంటీలను అమలు చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజుల నుండి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజాపోరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామాలలో ఇంటింటి సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. సర్వేలో పలు ప్రజాసమస్యలు గుర్తించడం జరిగిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొంత మందికే అందుతున్నా యన్నారు. గ్రామాలలో ఉపాధిహామీ పథ కం పనులు ఇప్పటి వరకు ప్రారంభం కాలేదని,అయిన చోట కనీస వసతులు లేకుండా పనులు ప్రారభించడం జరిగిందన్నారు.మండలంలో పెండింగ్‌లో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వెంటనే పూర్తి చేసి రైతులకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 30 వతేదీన హుజూర్‌నగర్‌లో

# సిఎం రేవంత్‌రెడ్డి పర్యటన

## – సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించనున్న సిఎం రేవంత్‌రెడ్డి

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః ఈ నెల 30వ తేదీన హుజూర్‌నగర్ పట్టణంలో సిఎం రేవంత్‌రెడ్డి పర్యటిస్తున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంగళవారం విలేకరులకు ఒక ప్రకటన ద్వారా తెలియ జేశారు. ఈ నెల 30వ తేదీన 5 గంటలకు సిఎం రేవంత్‌రెడ్డి బేగంపేట విమానశ్రయం నుండి బయలుదేరి 5:41 నిమిషాలకు రామస్వామి గుట్ట వద్దకు చేరుకుని నిర్మాణంలో ఉన్న 2160 సింగిల్‌బెడ్ రూం ఇండ్లను పరిశీలించనున్నట్లు తెలిపారు. అనంతరం పట్టణ పరిధిలోని భారీ బహిరంగసభ జరుగుతుందన్నారు. బహిరంగ సభలో సిఎం రేవంత్‌రెడ్డి సన్నబియం పంపిణీ పథకాన్ని ప్రారంభించ నున్నట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

# బిజెపి, బీఆర్ఎస్ నాయకులారా ఖబర్దార్

## గుండ్లపల్లి భరత్ గౌడ్, ముక్కెర్ల మల్లేష్ యాదవ్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఇలాంటి ఆధారాలు లేకుండా నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్న బిఆర్ ఎస్, బిజెపి నాయకులారా ఖబర్దార్ అంటూ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్ లు బిజెపి, బిఆర్ఎస్ నాయకులను ఘాటుగా హెచ్చరించారు. మంగళవారం యాదగిరిగుట్టలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఎటువంటి ఆధారాలు లేకుండా నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఆరోపణలు చేసే ముందు అన్ని ఆలోచించుకోవాలని ఆధారాలు ఉంటేనే ఆరోపణలు చేయాలని అన్నారు. యాదగిరిగుట్టలో ఓ పెట్రోల్ బంకు యజమాని వద్ద తాము డబ్బులు డిమాండ్ చేశామన్న బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆరోపణలో ఎలాంటి వాస్తవం లేదని ఖండించారు. యాదగిరిగుట్ట పట్టణంలోని మెయిన్ రోడ్డులో నిర్మిస్తున్న ఓ పెట్రోల్ బంకు యజమాని అక్కడ 33 ఫీట్ల రోడ్డు వదలాల్సి ఉండగా రోడ్డును కబ్జా చేసి రోడ్డుకు అడ్డంగా గోడ నిర్మించారని అన్నారు. ఈ విషయమై తాము స్థానిక నాయకులుగా, మాజీ కౌన్సిలర్లుగా బాధ్యత కలిగిన స్థానిక నేతలుగా ఆయనను వివరణ అడిగామని తెలిపారు. కానీ ఆ పెట్రోల్ బంకు యజమాని నుండి ఎలాంటి డబ్బులు డిమాండ్ చేయలేదని అన్నారు. ఒకవేళ ఆయనను డబ్బులు డిమాండ్ చేస్తే దానికి సంబంధించిన ఆధారాలను బిజెపి, బీఆర్ఎస్ నాయకులు బయట పెట్టాలని సవాల్ విసిరారు. నూతనంగా నిర్మిస్తున్న పెట్రోల్ బంక్ పక్కనుండి గల దారి నుండి వెళితే తనకు విలువైన రెండు ప్లాట్లు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్ తెలిపారు. తన ప్లాట్లకు లింక్ రోడ్డు అప్రోచ్ రోడ్డు లేకుండా ఎందుకు చేస్తున్నారని మున్సిపల్ నుంచి మీకు అనుమతి ఉందా అని తాను నిలదీశానని గుండ్లపల్లి భరత్ గౌడ్ తెలిపారు. కానీ ఆ పెట్రోల్ బంకు యజమాని నుండి ఎలాంటి డబ్బులు డిమాండ్ చేయలేదని అన్నారు. కానీ బిజెపి నాయకులు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటయ్య ఎలాంటి ఆధారాల్లోకి ఉన్న తమ పైన ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. స్థానికులుగా ఎటువంటి సమస్యనైనా తమ వద్దకే వచ్చి పరిష్కరించుకుంటారని స్థానికేతరులైన వారికి ఇక్కడి విషయాలు తెలియని అన్నారు. తాము కొబ్బరి బొండాల షాపుల వద్ద మార్వాడి షాపుల వద్ద ఎలాంటి లావాదేవీలు జరపలేదని ఇటువంటి వ్యవహారాలలో బిజెపి బీఆర్ఎస్ నాయకులు ఆరీ తేరి ఉంటారని విమర్శించారు. అందుకే వారు తమపై ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. వారికి ధైర్యం ఉంటే తమపై చేసిన ఆరోపణలు నిరూపించాలని లేకపోతే బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు. తమకు వ్యక్తిగతంగా స్థానికంగా ఉన్న సమస్యలను కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎమ్మెల్యేకు అంటగట్టడం సరి అయింది కాదని అన్నారు. వారు ఇలాగే విమర్శలు చేస్తే ఇకపై సహించేది లేదని వారికి తగిన విధంగా బుద్ధి చెప్తామని హెచ్చరించారు అవసరమైతే వారిని ఎక్కడ తిరగనివ్వమని ఎక్కడికక్కడ తమ కార్యకర్తలు అడ్డుకొని వారికి తగిన విధంగా బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఇకనైనా ఆధారాలు లేకుండా నిరాధార ఆరోపణలు చేయవద్దని సలహా ఇస్తున్నామని అన్నారు అక్రమ మార్గంలో వెళ్లి సంపాదించడం బిజెపి బిఆర్ఎస్ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య అని అలాంటివి తమ కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలియని అన్నారు. యాదగిరిగుట్ట దేవస్థానం అభివృద్ధి పేరున 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ అనేక అవకత అవకాశాలకు పాల్పడిందని ఆరోపించారు. గతంలో కొండపైన వర్తక సంగం అధ్యక్షునిగా ఉన్న కర్ర వెంకటయ్య 2 లక్షల రూపాయల చొప్పున వ్యాపారుల వద్ద వసూలు చేశారని ఆరోపించారు. ఆ డబ్బులు ఏమయ్యాయో చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఇకనైనా బిజెపి నాయకులు, టిఆర్ఎస్ నాయకులు మాట్లాడే ముందు వెనుక ముందు ఆలోచించుకోవాలని లేకపోతే తాము వారికి తగిన విధంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బందారపు భిక్షపతి నాయకులు సుడుగు శ్రీనివాస్ రెడ్డి, ఎస్.డి.సలీం, గౌలికార్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలను అందించాలి

### – సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం

### – ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పోరుబాట




మునుగోడు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా చేపట్టిన సర్వే దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ ఎం.నరేందర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో అర్హులైన నిరుపేదలకు రేషన్ కార్డులు, వృద్ధాప్య పింఛన్, ఇందిరమ్మ ఇల్లు, ఇండ్ల స్థలం కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక లబ్ధిదారునికి అందించాలని కోరారు. గ్రామాలలో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణం లేక గ్రామాలలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న రైతు భరోసా, రెండు లక్షల రుణమాఫీ వెంటనే రైతు ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. కిష్టాపురం గ్రామ చివర్లో నిర్మాణం చేపడుతున్న ఫార్మా కంపెనీ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల ప్రజలతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్, యాస రాణి శ్రీను, వేముల లింగస్వామి, యాట యాదయ్య, పగడాల కాంతయ్య, లింగస్వామి, వంటేపాక రమేష్, ఎర్ర సుధాకర్, ఎర్ర మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెరటి కోళ్ల పెంపకంతో ఆర్థికాభివృద్ధి

### – జిల్లా పశువైద్యాధికారి జానయ్య

### – నెమిలలో మహిళలకు పెరటి కోళ్ల పంపిణీ





రాజపేట, మేజర్‌న్యూస్ : పెరటి కోళ్ల పెంపకంతో మహిళలు అదనపు ఆదాయం పొంది ఆర్థికాభివృద్ధి సాధించవచ్చునని జిల్లా పశువైద్యాధికారి జానయ్య పేర్కొన్నారు. రాజపేట మండలం నెమిల గ్రామంలో మంగళవారం జాతీయ మాంస పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో, గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా వెనుకబడిన మహిళల అభ్యున్నతి కోసం ఉచితంగా పెరటి కోళ్లను ఆ సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి.బసవారెడ్డితో కలసి మహిళలకు పంపిణీ చేశారు. పెరటి కోళ్ల పెంపకం పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు లో డాక్టర్ జానయ్య మాట్లాడుతూ. గ్రామీణ మహిళలు పెరటి కోళ్లను జాగ్రత్తగా పెంచుకొని ఆర్థికంగా ఎదగాలని చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు పోషకాహారంగా మాంసము, గుడ్లు తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. 63 మంది మహిళలకు ఒక్కొక్కరికి 20 కోళ్లు, 20 కిలోల దాణ, 20 నీటి తొట్టెలు, 20 దాణ తొట్టెలు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు, రాజపేట మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎం. చంద్రారెడ్డి,డాక్టర్ పి.భాస్కర్ పశువైద్య సహాయకులు జి. అశోక్,టి.శ్రీకాంత్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాదా లావణ్య శంకర్ గౌడ్ అల్లుడు బొల్లెపల్లి వెంకటేష్ గౌడ్ నాగమణి కుమారుడు చత్రపతి శివాజీ గౌడ్ రజని వివాహం సందర్భంగా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ డివిజన్ చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మోహన్ రాజ్, తుమట్ల వెంకటేష్ యాదవ్, ప్రవీణ్, రామ్‌చందర్, నాగరాజ్, మణిదాస్, శంకర్, డి.కె.శ్రీనివాస్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.